# ఆడమనసు

◆ రాజశ్రీ మోర్తల ◆

## నో! వీల్లేదు... ప్లీజ్ మమ్మీ కాదనకు...

లేదు. నా ప్రాణం పోయినా నేనొప్పుకోను...

ఏం? ఎందుకు ఒప్పుకోవు? అతనికేం తక్కువ?

అన్నీ తక్కువే. హోదా లేదు. ఆస్థి లేదు. అంతస్తు లేదు. అతన్ని చేసుకుంటే నా పరువేం కావాలి? ఫలానా అరుంధతి గారమ్మాయి ఓ బికారిని చేసుకుందంటూ అందరూ నన్ను చూసి నవ్వరా?

ఎవరా అందరూ? పెళ్ళి నాకా? వాళ్ళకా? అతనితో కాపురం చేసేది నేను కానీ వాళ్ళు కాదు కదా! వాళ్ళ ఇష్టా ఇష్టాలకెందుకు అంత ప్రాముఖ్యం.

మన నమాజంలో బ్రతుకుతున్నపుడు కొన్ని దాని కోనం త్యాగం చెయ్యాలి. తప్పదు.

అదంతా మీతరం చింతన. లోపల తెగించాలని ఉన్నా, నమాజానికి భయపడి లోలోపలే కుళ్ళుకుంటూ బ్రతుకులు నిస్సారంగా వెళ్ళదీయడం మీ ఆనవాయితీ...

ఆపవే... అవు... బరి తెగించడం మీ అనవాయితీనా? ఎవరు అవునన్నా, కాదన్నా ఈ పెళ్ళి జరగదు. అదే జరిగితే ఈ ఇంటికి ఇల్లాలు కరువవుతుంది. ఆపైపీ ఇష్టం అంటూ... బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి తలుపులు మూసేనుకుంది అరుంధతి.

❀ ❀ ❀

శ్రీమతి అరుంధతి గారికి,

మీరంటే నాకెంతో ప్రేమ, అభిమానం, గౌరవం, ఆప్యాయత, అనురాగం ఇలాంటి వన్నీను. ఇలా అని నా అభిప్రాయాన్ని తెలుపలేకుండా ఉండలేకపోయాను కాబట్టి ఈ పాపానికి ఒడిగట్టాను. కానీ చిరునామాను తెలియజేసే సాహానం చేయలేకపోతున్నాను. క్షమించండి. ఎందుకంటే తెలిపినా దాని ఫలితంగా మంచి కంటే చెడే జరిగే అవకాశాలు పూర్తిగా ఉన్నందున ఆ పని చేయడం లేదు.

ఎందువల్లనంటే మీరేమో పెళ్ళయ్యి, భర్త, పెళ్ళికెదిగిన పిల్లలూ గల నంసారబంధంతో చిక్కుకున్న వ్యక్తులు. నేనేమో ఇంతవరకు మీలాంటి నంపూర్ణ స్త్రీతత్వం మూర్తీభవించిన వ్యక్తి కానరాక పెళ్ళి చేసుకోకుండా మిగిలిపోయిన మధ్యవయసు బ్రహ్మచారిని.

ఈ వయసులో మిమ్మల్ని నా ప్రేమను అంగీకరించమని, లేకపోతే **ఆత్మహత్య** చేసుకుంటానని, యాగీ చేయను. అది భావ్యం కూడా కాదు. ఒకవేళ నేను అలా అన్నా దాన్ని అంగీకరించే వయను మరి ముఖ్యంగా అవకాశం మీకు లేవని నాకు తెలును. అనలు ముమ్మాటికి అలాంటి వ్యక్తిత్వమే మీది కాదని నాకు రూఢిగా తెలుసు. అది మిమ్మల్ని చూస్తేనే అర్థమవుతుంది. మీలో ఆ న్వభావమే కదా నాకు నచ్చింది. అసలు ప్రతి మగాడికి నచ్చేది, కోరుకునేది తన జీవిత భాగస్వామినిలో ఆ నమ్మకం, నమ్రత, నెమ్మది, హుందాతనమే కదా? అలాంటి అన్ని లక్షణాలు అక్షరాలా పుణికి పుచ్చుకున్న, భార్య కలిగి ఉన్న మీ పతిదేవులుంగారి జీవితం వడ్డించిన విస్తరి కాదా?

కానీ మీలాంటి అందమైన, నిండైన, పరిపూర్ణమైన స్త్రీ కనుక నాకు తటస్థపడితే వెంటనే వివాహం చేసుకోవడానికి సిద్ధమే. అయినా అది కలలో మాట.

ఈ బ్రతుక్కి ఇలా మిమ్మల్ని అజ్ఞాతంగా ఆరాధిస్తూ, అది బయట పడకుండా గమనిస్తూ, తిలకిస్తూ, అరుదుగా మాట్లాడుతూ గడిపే అవకాశమైనా కలిగించినందులకు ఆ భగవంతునికి నేను నర్వదా కృతజ్ఞుడ్ని. అంతకన్నా మిక్కిలి ఎక్కువ కోరను. కోరినా అది పేరాశే అవుతుంది.

ఇలా మీపై అనురాగం అతిశయించినపుడు మాత్రం 'లేఖల నందేశాలు' పంపుతుంటాను. క్షంతవ్యుడ్ని. దీనికి మీరు ఏ శిక్ష విధించినా నేను భరించడానికి సిద్ధంగా ఉన్నాను.

అమ్మో తొందరలో రాశేశాను. అరుదుగా మీ నోటి నుండి రాలే ఆ రెండు ముత్యాలు కూడా ఏరుకునే సౌభాగ్యం లేకపోతే ఈ జన్మ వృధా కదూ... ఇక ఉంటాను. త్వరలో...

ఇట్లు,
మీ అజ్ఞాత ప్రేమికుడు.

◆ ◆ ◆

**నోటి నుండి రాలే ఆ రెండు ముత్యాలు కూడా ఏరుకునే సౌభాగ్యం లేకపోతే ఈ జన్మ వృధా కదూ...**

◆ ◆ ◆

అరుంధతి ఆ లేఖ చదివి నిర్ఘాంతపోయింది. అనలు అది తనకేనా, కాదా అని మళ్ళీ నంభోదన, అడ్రస్ చూసింది. తన పేరు, తన ఇంటి అడ్రస్సే ఉన్నాయి. చుట్టూ దిక్కులు చూసింది. తనని ఎవరైనా గమనిస్తున్నారేమోనని... కానీ, ఎవరూ లేరని నిర్ధారించుకుని కొంచెము గుండె ధిటవు చేనుకుంది.

అన్ని తలుపులూ వేసుకుని, వచ్చి మంచము మీద కూర్చుంది. తనకేమిటి... అనలు ఇలా, ఈ

వయసులో ఇలాంటి లేఖ అందులోనూ 'ప్రేమలేఖ' రావడమేంటి?... ఇపుడు ఏం చేయాలి? ఎవరికైనా తెలిస్తే? ఇలా అని ఆయనకి చెబితే... అహ... వద్దు...! నన్ను అనుమానిస్తే...

అసలు ఇంతకీ ఈ లేఖ రాసింది ఎవరు? ఎవరై ఉంటారబ్బా? ఆమెకి ఎవరు రాశారో అంతు చిక్కలేదు.

పిల్లలు కాలేజీ నుండి వచ్చే టైమవుతోంది. ఆ ఉత్తరాన్ని ఏం చేయాలి? ఎక్కడ దాచాలి? బీరువాలో... ఊహూ... డ్రెస్సింగ్ టేబిల్ డ్రాయర్ లాకర్లో... నో... అసలు బెడ్‌రూమే వద్దు... వంట రూమే బెస్ట్. దానిపై సర్వాధికారాలు, నావే కదా? ఇంకెవ్వరూ చూసే వీలు లేదు. ఆ...

ఆ... పోపుల డబ్బాలో దాస్తే... అమ్మో... వద్దు... నా వంటిట్లో భాగానికి ప్రీతి అపుడపుడూ వస్తూ వుంటుంది... బియ్యం బస్తా... ఆహా... అది కూడా డేంజరే...

ఆ దొరికింది.. ప్లాష్‌లాంటి అయిడియా...

ఆ ఉత్తరాన్ని ఎవరూ చూడని కనీసం కొన్ని రోజుల వరకు, ఉత్తరాన్ని పాత సామాన్ల బస్తాలో దాచి, దాన్ని మళ్ళీ యధాతథంగా ముడి వేసి, మొహం కడుక్కొని, తలుపులు తీసి, ఏమీ ఎరగనట్టు ఇంటి పనుల్లో పడిపోయింది.

ఓ వైపు పని చేస్తున్నా... అవే ఆలోచనల దొంతరలు. నాకేమిటి అలాంటి ఉత్తరమేమిటి? అసలు ఎవరు రాసుంటారు? అంత ధైర్యం ఎవరికుంది? అసలు నాకో... కాదో...!

ఇంతలో పిల్లలిద్దరూ, భర్తా కొంచెము ముందు వెనకలుగా వచ్చేశారు... వాళ్ళకి ఎలాగోలా టిఫన్, టీలు అందించి, వంటిట్లోకి వచ్చి రాత్రి భోజనానికి పరధ్యానంగా కూరగాయలు తరగసాగింది.

ఇంతలో పెద్దమ్మాయి ప్రీతి "ఏంటమ్మా... ఈ రోజు పరధ్యానంగా ఉన్నావు? వంట్లో బాగోలేదా? నేను వంట చెయ్యనా?" అంటూ అడిగింది.

వెంటనే అరుంధతి కంగారుగా ఏం లేదమ్మా... నేను చేసుకుంటానులే, నీవెళ్ళి చదువుకో ఫో... అని సాగనంపింది పాత సామాన్ల బస్తా వైపు భయం భయంగా చూసుకుంటూ...

◆◆◆

**జయరాం పేపర్ తిరగేస్తూ ఆమె కోసమై నిరీక్షిస్తున్నాడు.**

◆◆◆

పనంతా పూర్తి చేసుకుని రాత్రి దాదాపు పది గంటలకు పడక చేరింది.



మంచం మీద తీరిగ్గా పేపర్ తిరగేస్తూ ఆమె కొరకు ఎదురు చూస్తున్నాడు జయరాం.

అరుంధతిని గమనించి ఏమిటోయ్! ఇవ్వటికి గానీ పని తెమలలేదా? ఇలారా! ఇటు కూర్చోమంటూ తన ప్రక్కన చోటు చూపించాడు.



## 'శ్రీదేవి' వలలో నిర్మాతలు

నటి 'శ్రీదేవి' తను ఏ చిత్రంలో పనిచేస్తున్నా, ఆ చిత్ర నిర్మాతను తనవలలో చిక్కించుకుని సన్నిహితుడిగా మార్చుకుంటుందట. 'రూప్‌కి రాణీ చోరోంకా రాజా' నిర్మాత బోనీకపూర్‌ని పట్టినట్లే 'లాడ్లా' నిర్మాత నితిన్‌మన్‌మోహన్‌ని తన చూపులు దాటిపోని విధంగా ఆకట్టుకుందట. దాంతో అతగాడు షూటింగ్ ఏర్పాట్లన్నీ దేముడికి వదిలేసి ఆమె ముందే కూర్చుంటున్నాడట!

---

నిన్నో విషయం అడగాలి అన్నాడు ఉపోద్ఘాతంగా...

అరుంధతి మంచినీళ్ళు టీపాయ్ మీద ఉంచి, కంగారుగా వచ్చి,... ఏ విషయమో? ఏమిటో అనుకుంటూ వచ్చి జయరాం ప్రక్కలో చేరింది.

జయరాం, ఏమిటోయ్ ఈ రోజు అదోలా వున్నావు... వంట్లో బాగోలేదా? అంటూ అడిగాడు కొంచెము ఆదుర్దాగా...

ఏం లేదు. బాగానే ఉన్నాను. ఏదో విషయం అడగాలన్నారుగా? అడగండి అన్నది భయంగా.

అదేనోయ్ మన ప్రీతి లేదు... దానికి ఓ సంబంధం చూశాను. నీకు నచ్చుతుందో... లేదో... నంటూ నసిగాడు.

ఉత్తరం విషయం ఏమైనా అడుగుతారేమోనని మనసులో ఉన్న భయాన్నుండి తేరుకుని, మనసు తేలిక పరుచుకుని, ఎదురు దాడి మొదలెట్టింది.

ఏం సంబంధం... ఏదైనా బికారి సంబంధం తెచ్చారా ఏమిటి మునపటికి మల్లే... అన్నది కోపంగా.

అది కాదు అరూ... ఇలా డబ్బులేదని, అందం లేదని, చదువులేదని, ఉద్యోగం లేదని వచ్చిన సంబంధాలన్నీ త్రిప్పివంపేస్తుంటే ఎలా? మనసు, మంచితనం ముఖ్యం కానీ అన్నాడు జయరాం నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తూ...

ఆ... మనసూ, మంచితనం ఏం చేసుకుంటాం? అవి కూడు పెడతాయా? గుడ్డలిస్తాయా? నా కూతురికి రాజాలాంటి సంబంధం చేయాలి. ఇలాంటి బికారి సంబంధాల గురించి నా దగ్గర మరెప్పుడూ ప్రస్తావించకండి అంటూ లైటు ఆర్పేసి కోపంగా అటు తిరిగి పడుకుంది.

❀ ❀ ❀

అరుంధతి ఆ ఉత్తరం విషయం దాదాపు మర్చిపోతుండగా, గుర్తు చేయడాకన్నట్టు మరో ఉత్తరం, ఆపై ఇంకో ఉత్తరం, కొద్ది రోజుల తేడాతో దాదాపు మొదటి ఉత్తరంలోని విషయాలే ప్రస్తావిస్తూ, కొద్దిపాటి మార్పులతో రాసాగాయి...

అరుంధతి మొదటి ఉత్తరం చూసి భయపడింది, కంగారు పడింది, ఆ తరువాత ఆ ఎవరో పొరపాటున రాసుంటారులే అడ్రసు తెలియక అని తేలిగ్గా తీసిపారేయబోయింది. కానీ ఒకదాని తరువాత ఒకటి అలానే రావడంతో ఆ ఉత్తరాలు ఖచ్చితంగా తనకేనని నిర్ధారణయింది.

ఆ ఉత్తరంలోని విషయాల గురించి ఆలోచించడం మొదలెట్టింది.

అతను రాసినట్టు నిజంగా నేనంతందంగా ఉంటానా అని అనుమానమొచ్చింది... క్రమంగా అద్దంలో తన అందాన్ని గమనించుకోవడం ఎక్కువవసాగింది... కొన్ని రోజులకు ఆ ఉత్తరంలో విషయాలు స్లో పాయిజన్‌లా పని చేసి, తను అందగత్తేనేనన్న నమ్మకాన్ని ఏర్పరచుకుంది.

కానీ ఆ ఉత్తరం రాసిన వ్యక్తి ఎవరో తెలుసుకోవాలన్న క్యూరియాసిటీ అంతకంతకు ఎక్కువ కాసాగింది. నెమ్మది నెమ్మదిగా తనకు పరిచయమున్న మగవారినందరినీ నిశితంగా గమనించసాగింది.

ఇంతకు మునుపు అలంకరణ విషయంలో నిర్లక్ష్యంగా ప్రవర్తించే అరుంధతి శ్రద్ధగా అలంకరించుకోసాగింది.

కొన్ని రోజులకు ఆమె ఆలోచనలన్నిటికీ కేంద్రం ఆ ఉత్తరాలలోని విషయాలు, గమ్యం ఆ అజ్ఞాత ప్రేమికుడ్ని ట్రేస్ చేయడమే అయిపోయింది.

ఎదురింటి ఆయనేమో... ఆయనకు భార్య చనిపోయిందట అనుకుని, మళ్ళీ ఉత్తరంలో వాడు బ్రహ్మచారినని రాశాడు కదా, ఆయన కాదేమోనని మొదలుకొని, చుట్టు ప్రక్కల మగవారినందరినీ, వాళ్ళ ఇళ్ళకు వచ్చేపోయేవారిని, పాలవాడిని, పేపర్‌వాడిని, కూరల వాడితో సహా ఒకడేమిటి ప్రతి ఒక్కడినీ నిశితంగా గమనిస్తున్నది.

❀ ❀ ❀

అమ్మా...!

ఏంటే...?

నేనో విషయం అడుగుతాను. కాదనవు కదా?

అదేంటో అడిగితేనే కదా తెలిసేది...

అదేనమ్మా ఇంతకు మునుపు చెప్పానే... ప్రేమ్ అని, నన్ను ప్రేమించాడనీ, ఇవ్వాడేమో, అతనేమో నేనొప్పుకోకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటున్నాడు... నా కోసం నిద్రాహారాలు మాని పిచ్చి వాడయ్యాడు... నాన్నగార్ని ఒప్పించే పూచీ కూడా నీదే... అతన్ని తప్పితే నేను వేరెవర్నీ పెళ్ళి చేసుకోను... ఆపై నీ ఇష్టం అంటూ తన బెడ్ రూమ్‌లోకెళ్ళి తలుపు వేసేసుకుంది.

❀ ❀ ❀

ఆ సంఘటన తర్వాత ప్రీతి, ప్రేమ్‌ల నిశ్చితార్థం, పెళ్ళి, హనీమూన్ వెంట వెంటనే జరిగిపోయాయి.

❀ ❀ ❀

అరుంధతి పనంతా పూర్తి చేసుకుని ఎప్పటిలాగానే పడకగది చేరింది. జయరాం షేవర్ తిరగేస్తూ ఆమె కోసమై నిరీక్షిస్తున్నాడు.

ఆమె వచ్చీ రాగానే ఆమె ప్రక్కన చేరి...

"శ్రీమతి అరుంధతి గారూ, ఇలా ఎన్ని రోజులు మిమ్మల్ని అజ్ఞాతంగా ప్రేమించగలను చెప్పండీ..., ఈ రోజు ఎలాగైనా తాడో, పేడో తేల్చుకోవాల్సిందే... ఇకపై 'లేఖల సందేశాల'తో కాలక్షేపం చేయడం నాకిష్టం లేదు..., అంతా లైవే అంటూ విభ్రాంతిగా చూస్తున్న అరుంధతిని ఒక్కమాట కూడా మాట్లాడనీయకుండా, బెడ్‌లైట్ తీసేసి ఆమెపై వాలిపోయాడు ఆ అజ్ఞాత ప్రేమికుడు.

■